పీటీఎం.. జ్ఞాపకానికో స్వీయ చిత్రం

మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలకు ప్రభుత్వ పాఠశాలలు ముస్తాబయ్యాయి. అరటి మొక్కలు, మామిడి తోరణాలు కట్టి అలంకరించారు. విద్యార్థులు రూపొందించిన విజ్ఞాన, వినోదాత్మక నమూనాలను ప్రత్యేక ప్రదర్శనకు ఏర్పాటు చేశారు. సమావేశాలకు హాజరైన తల్లిదండ్రులు పిల్లలతో కలిసి స్వీయ చిత్రాలు తీసుకునేందుకు వీలుగా స్టాండులు ఏర్పాటు చేసి, వాటిని అలంకరించిన తీరు ఆకట్టుకుంటోంది. – న్యూస్‌టుడే, మండపేట

మండపేట ఎస్ఎస్‌వీవీ మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సెల్ఫీపాయింట్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఐటీఐలో రెండోవిడత ప్రవేశాలకు దరఖాస్తులు

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ ఐటీఐలో రెండో విడత ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కన్వీనర్, ప్రిన్సిపల్ సునీల్‌కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులై ఇంటర్ తప్పిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అభ్యర్థులు అన్ని ధ్రువ పత్రాలతో ఆన్‌లైన్‌లో వచ్చే నెల 3లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు ఈనెల 23 నుంచి వచ్చే నెల 4 వరకు రాజమహేంద్రవరం ఐటీఐ లేదా ఏదైనా ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ధ్రువపత్రాల పరిశీలన చేయించుకోవాలని సూచించారు. 6న ప్రభుత్వ ఐటీఐలకు 8న ప్రైవేటు ఐటీఐలకు అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. పూర్తి వివరాలకు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఐటీఐ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

వెంకన్న ఆలయంలో ఆధ్యాత్మిక శోభ

కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం లక్ష్మీఐశ్వర్య హోమం, అష్టోత్తర శతనామావళి, కల్యాణం, బాలభోగం, నివేదన తదితర కార్యక్రమాలు కనులపండువగా జరిగాయి. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆర్టీసీ వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడిపింది. దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.- న్యూస్‌టుడే, ఆత్రేయపురం

MUNICIPAL CORPORATION :: RAJAMAHENDRAVARAM ENGINEERING SECTION

e - procurement Tender Notice

NIT No. 145/MCR/SDF/2026-27 Dt. 22-07-2026.

Online tender is invited from the eligible contractors on AP e-Procurement for 1 work for with an Estimate Contract Value Rs. 22,92,85,968/-

Construction of Multi-Purpose Indoor Stadium Arena-1 in V.L.Puram Municipal Corporation Site, Rajamahendravaram, East Godavari, Andhra Pradesh (Under Special Development Funds).	Rs. 22,92,85,968/-

1) Tenders can be down loaded. The tender schedules for the above works will be available from 22-07-2026 at 9.00 P.M on wards. Last date of time of receipt of tenders on or before dt., 10-08-2026 upto 2.00 PM.
2) Further details can be seen at 'e'-procurement website www.apeprocurement.gov.in & https://tender.apeprocurement.gov.in

Sd/- **Rahul Meena,** IAS,
Commissioner, Municipal Corporation, Rajamahendravaram.

యూనియన్ బ్యాంక్ Union Bank of India

రీజనల్ కార్యాలయం-రాజమండ్రి
డి.నెం.36-11-2/3/4, 3వ అంతస్తు, జెట్టి టవర్స్ మెయిన్ రోడ్డు, ఇన్నీస్‌పేట, రాజమండ్రి-533101, తూర్పు గోదావరి జిల్లా.
ఫోన్: 9701438181, 8447036978, ఇ మెయిల్: services.rorajahmundry@unionbankofindia.bank.in

బహిరంగ ప్రకటన

వ.నెం.	లాకర్ టైప్	బ్రాంచ్ పేరు	లాకర్ నెం.	లాకరుదారుని యొక్క పేరు	అద్దె బకాయి మొత్తం
1	D2	ఆర్యపురం	1170113	పెద్దగోడ గోవిందమ్మ	రూ.13,387.97
2	A	బిక్కవోలు	240059	సత్తి పాపిరెడ్డి	రూ. 23,077.66
3	A	బిక్కవోలు	320067	గుణ్ణం జోగి శివప్రసాద్ చౌదరి	రూ. 16,082.24
4.	D2	దానవాయిపేట	280013	గొల్లపల్లి దేవిడ్ రాజు & శ్రీమతి మేర్సీ సుగుణ సుందరి డిఇ	రూ. 22,517.94
5.	A	మలికిపురం	70040	కాకుల సుబ్రహ్మణ్యం & కె.మేరీ	రూ. 6,490.00
6.	A	మలికిపురం	480006	బొల్లప్రగడ వెంకటేశ్వరరావు	రూ. 5,114.00
7.	A	మలికిపురం	490007	ఆర్.వి.ఎస్. రాజు	రూ. 8,021.64
8.	A	మలికిపురం	670086	గెడ్డం శ్రీనివాస్	రూ. 13,662.25
9.	A	మలికిపురం	730031	సి.హెచ్. జె.ఆర్ రాజు	రూ. 8,021.64
10.	H3	టి-నగర్, రాజమండ్రి	2401532	నందమూరి సాంబశివరావు	రూ. 24,124.04

పైన పేర్కొన్న లాకర్ వినియోగదారులైన మీరు బ్యాంక్ వద్ద నమోదైన చిరునామాకు పంపిన వివిధ నోటీసుల పంపిన తర్వాత కూడా లాకర్ రుసుములను చెల్లించడంలో మరియు శాఖను సంప్రదించడంలో విఫలమయ్యారు. కావున ఈ నోటీసు తేది నుండి 3 (మూడు) నెలల లోపు మీరు వెంటనే శాఖను సంప్రదించి బ్యాంకుకు చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించవలసిందిగా కోరడమైనది.
మీరు బకాయిలను చెల్లించలేదు మరియు వాటిని వసూలు చేయడానికి శ్రద్ధతో పదేపదే ప్రయత్నాలు చేసినప్పటికీ మీరు ఇంకా చెల్లింపు చేయకుండానే ఉన్నారు. దీని ఫలితంగా అద్దెకు తీసుకున్న లాకర్ పైన మీకు ఉన్న హక్కులనీ రద్దయ్యాయి మరియు మీకు కేటాయించిన లాకర్‌ను తిరిగి స్వాధీనం చేసుకునే హక్కు బ్యాంకుకు ఉంది.
సదరు స్వాధీన హక్కును వినియోగించుకుంటూ బ్యాంక్ మీ సదరు లాకర్‌ను తన ఆధీనంలోకి తీసుకుంది మరియు **ది.26-10-2026**న సాయంత్రం **3.00** గంటలకు మీ ఖర్చు మరియు పరిణామాలకు మీరే బాధ్యులయ్యేలా దానిని పగలగొట్టి తెరవాలని నిర్ణయించడమైనది.
దీని ద్వారా మీరు ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 3 (మూడు) నెలల లోపు బకాయిలను చెల్లించవలసిందిగా కోరడమైనది.
దీని ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు తేది నుండి 3 (మూడు) నెలల లోపు మీరు పైన పేర్కొన్న ఖర్చులను చెల్లించడంలో మరియు సదరు వస్తువులను తిరిగి స్వాధీనం చేసుకోవడంలో విఫలమైతే, పైన పేర్కొన్న బకాయిలు, ఖర్చులు మరియు అమ్మకపు వ్యయాలను రాబట్టుకోవడానికి అవసరమైన మేరకు ఆ వస్తువులను లేదా ఆస్తులను బ్యాంక్ అమ్మకానికి ఉంచుతుంది. అలాగే, వేలం అమ్మకం తర్వాత మిగిలిన ఉన్న వస్తువులు ఏమైనా ఉంటే వాటిని మీరు చెల్లించాల్సిన ప్రస్తుత అద్దెకు రెట్టింపు వార్షిక అద్దెతో ఒక సురక్షితమైన ప్రదేశంలో భద్రపరచడం జరుగుతుందని గమనించగలరు.

స్థలం: రాజమండ్రి, తేది: 24-07-2026 సం/- రీజనల్ హెడ్, రీజనల్ ఆఫీస్, రాజమండ్రి.

అమ్ముదామంటే అడవి.. ఉత్పత్తిపై కొరివి

● ఆందోళనలో పొగాకు రైతులు

న్యూస్‌టుడే, గోపాలపురం, దేవరపల్లి

పొగాకు వేలం కేంద్రాల్లో కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. ప్రారంభించి మూడు నెలలైనా రైతులు 30 శాతం బేళ్లయినా అమ్ముకోలేకపోయారు. ఆది నుంచి అమ్మకానికి పెట్టిన బేళ్లలో సగ భాగం వెనక్కి వస్తుండడంతో వారు ఆందోళన చెందుతున్నారు. 2025-26 సీజన్ ఇలా ఉంటే.. రానున్న (2026-27) సీజన్‌కు సంబంధించి బోర్డు అధికారులు పొగాకు ఉత్పత్తి సగానికి తగ్గించేశారు. ప్రస్తుతం సీజన్‌లో బ్యారన్‌కు 3,500 కిలోల వరకు పంట ఉత్పత్తికి అనుమతి ఇస్తే వచ్చే సీజన్‌కు కేవలం 2000 కిలోల మాత్రమే ఇచ్చారు. దీంతో ఉన్న దాన్ని అమ్ముకోలేక.. వచ్చే ఏడాది ఏం చేయాలో తెలియక అయోమయంలో ఉన్నారు.

బ్యారన్‌కు రూ.10 లక్షల పైనే..

మెట్ట ప్రాంతంలో అత్యధికంగా సాగు చేసే వాణిజ్య పంట వర్జీనియా పొగాకు. దీన్ని పండించాలంటే ఏడాది పొడవునా పని చేస్తునే ఉండాలి. ఒక్కొక్క రైతు బ్యారన్‌కు అత్యధికంగా రూ.10 లక్షలు, అత్యల్పంగా రూ.8 లక్షల వరకు పెట్టుబడి పెట్టాలి. ఏటా ఈ సమయానికి చాలా వరకు అమ్మకాలు పూర్తయి రైతులకు లాభమో, నష్టమో తెలిసిపోయేది. ఈ ఏడాది ఇప్పటి వరకు రైతుల వద్ద ఉన్న పొగాకులో కనీసం 30 శాతం కూడా అమ్మకాలు జరగలేదు. కారణం గత ఏడాదితో పోలిస్తే ఇప్పుడు కొనుగోలుదారులు ధర తక్కువ పెట్టడం, అమ్మకానికి వచ్చిన వాటిని సైతం కొనుగోలు చేయకపోవడం... ప్రారంభం నుంచినో బిడ్ బేళ్ల సంఖ్య పెరుగుతుండడమే.

గోపాలపురంలో అమ్మకానికి వచ్చిన బేళ్లు..

వ్యాపారుల కొనుగోళ్లు నామమాత్రమే...

వేలం కేంద్రానికి వచ్చే బేళ్లు కొనుగోలు చేయడానికి గతంలో వ్యాపారస్తులు పోటీ పడేవారు. ఈ ఏడాది కొనుగోళ్లు చేయడానికి ముందుకు రావడం లేదు. ఎందుకంటే వారికి ఇతరుల నుంచి అనుమతి రాకపోవడంతో ఈ పరిస్థితి నెలకుంది. రోజూ 10 నుంచి 13 మంది వ్యాపారులు వేలంలో పాల్గొంటున్న వారిలో కొనుగోలు చేసేది కేవలం ఇద్దరు, ముగ్గురు మాత్రమే. మిగిలిన వారు మొక్కుబడిగా వేలంలో పాల్గొంటున్నారు.

ఉమ్మడి జిల్లాల్లో ఇలా...

ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో ఐదు పొగాకు వేలం కేంద్రాలున్నాయి. వీటిలో ఇప్పటి వరకు 83,61,771.60 కిలోల పొగాకు మాత్రమే కొనుగోలు చేశారు. సాధారణంగా ప్రస్తుతం ఉన్న దానికి రెండింతలు కొనుగోలు చేయాలి. కాని ధర లేకపోవడం, కొనుగోలుదారులు ముందుకు రాకపోవడంతో పొగాకు రైతులు పరిస్థితి అయోమయంగా ఉంది. గత ఏడాది అత్యధిక ధర రూ.430 వరకు పలికగా, ఈ ఏడాది ఇప్పటి వరకు అత్యధిక ధర కేవలం రూ.246 మాత్రమే అంటే రైతుల పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

పాల్ ల్యాబ్‌లతో సాంకేతిక విద్యపై పట్టు

కొంతమూరు(ధవళేశ్వరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం గ్రామీణం కొంతమూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను గురువారం ప్రపంచ బ్యాంకు బృందం పరిశీలించింది. పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్(పాల్ ల్యాబ్) కార్యక్రమాన్ని బృంద సభ్యురాలు క్రిస్టెల్ కువావే ఆధ్వర్యంలో సందర్శించారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థులు పాఠ్యాంశాలపై తమకున్న అవగాహన, ప్రధానాంశాలను వారికి వివరించారు. పీఎం శ్రీపథకం కింద నడుస్తున్న ఈ బడిలో సాంకేతిక ఆధారిత వ్యక్తిగత బోధన అమలు చేస్తున్నారన్నారు. పీఎంశ్రీ పాఠశాలల విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం 2026-27 విద్యా సంవత్సరం నుంచి మరో 327 పీఎంశ్రీ పాఠశాలలకు పాల్ ప్రోగ్రామ్‌ను విస్తరించాలని ప్రతిపాదించిందన్నారు. వీరి వెంట సాల్ట్ ప్రాజెక్టు సమన్వయకర్త సతీష్‌రెడ్డి, రాష్ట్ర పాల్ సమన్వయకర్త కిషోర్‌బాబు, జిల్లా సమగ్ర శిక్షా మానిటరింగ్ అధికారి లక్ష్మణ్‌కుమార్, ప్రధానోపాధ్యాయిని రత్నకళ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో పాల్‌ల్యాబ్‌ను పరిశీలిస్తున్న ప్రపంచ బ్యాంకు బృందం

22ఏ నుంచి తొలగింపు నివేదికలో లోపాలు

✦ భూసేకరణ దస్త్రం పంపాలని తహసీల్దార్, ఆర్డీవోలకు కలెక్టర్ ఆదేశం

మండపేట, న్యూస్‌టుడే: మండపేట పట్టణంలోని కొండపల్లి వారి వీధి సమీపంలో సర్వే నెం 58-529-3 నిషేధిత ఆస్తుల జాబితా(సెక్షన్22ఏ) నుంచి భూమి తొలగింపు ప్రక్రియలో దొర్లిన లోపాలపై తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ స్పందించారు. గత నెల 30వ తేదీన ఈనాడు దినపత్రికలో "జగడంలో జాగా" శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన కలెక్టర్ యంత్రాంగం సంబంధిత దస్త్రాలను పునఃపరిశీలించగా పలు లోపాలు వెలుగు చూశాయి.

ఈనాడు కథనానికి స్పందన

అసలు వివాదం ఏంటంటే..

స్థానిక కొంబపల్లి వారి వీధి సమీపంలో ఉన్న విప్పర్తి ప్రియదర్శిని, తటవర్తి నాగచంద్రమౌళి తమ సర్వేనెం 58-2కి సంబంధించి 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కోరుతూ కొద్ది రోజుల క్రితం మీసేవ, పీజీఆర్ఎస్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై మండపేట తహసీల్దార్, రాజమహేంద్రవరం ఆర్డీవోలు ప్రాథమిక నివేదికలను కలెక్టరేట్‌కు పంపారు. దీనిపై ఆర్ఎస్ఆర్, ఎఫ్ఎంబీ రికార్డులను పరిశీలించగా సర్వే నంబర్లు 529-3 , 529-4లను కలిపి సర్వే నెం 529-3గా (2.80) ఎకరాలు మార్పు చేసినట్లు తేలింది. 1987 నాటి ఉత్తర్వుల ప్రకారం స్థలాన్ని హరిజన ఇళ్ల స్థలాలుగా వర్గీకరించినట్లు స్పష్టమైంది.

కలెక్టర్ ఉత్తర్వులు

ఇప్పటి వరకు సమర్పించిన నివేదికల్లో స్పష్టమైన లోపాలు ఉన్నట్లు గుర్తిస్తూ సంబంధిత కార్యాలయం నుంచి లాండ్ అక్విజేషన్ ఒరిజినల్ దస్త్రాన్ని వెంటనే పంపించాలని ఆర్డీవో, తహసీల్దార్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. దీనిపై మండపేట తహసీల్దార్ పి. తేజేశ్వరరావు స్పందిస్తూ అప్పట్లో సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా స్థల సేకరణ జరిగిందని ఈ మేరకు వారి నుంచి దస్త్రాలు కోరుతూ లేఖ రాసినట్లు తెలిపారు.

పారా క్రీడల్లో పతకాలు

కాకినాడ కలెక్టరేట్: ఏలూరు జిల్లా ఆగిరిపల్లి హిల్ ప్యారడైజ్ పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి పారా స్పోర్ట్స్ మీట్‌లో కాకినాడ జిల్లాకు చెందిన దివ్యాంగ విద్యార్థులు విశేష ప్రతిభ చూపారు. వివిధ క్రీడాంశాల్లో ఏడు బంగారు, నాలుగు రజతం, పది కాంస్య పతకాలను సాధించి సత్తా చాటారు. కాజులూరు మండలం నుంచి నలుగురు, పెదపూడి మండలం నుంచి ఇద్దరు, కాకినాడ అర్బన్, కాకినాడ గ్రామీణం, ప్రత్తిపాడు మండలాల నుంచి ఒక్కొక్కరు చొప్పున విజేతలుగా నిలిచారు. వీరంతా గురువారం జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేశ్ ఆధ్వర్యంలో కలెక్టర్ హరేంధిరప్రసాద్‌ను కలిశారు. రాష్ట్రస్థాయి పోటీల్లో 21 పతకాలు సాధించడం గొప్ప విషయమని కలెక్టర్ వారిని అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులోనూ జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. సమగ్రశిక్షా ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ వీవీవీ సత్యనారాయణ, సహిత విద్యా సమన్వయకర్త పి.గిరిప్రసాద్, కోచ్ జయప్రకాశ్, కుమార్‌రాజు, కల్పనాదేవి, వై.వెంకట్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విజేతలతో కాకినాడ జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్, అధికారులు

పంటల బీమాపై అవగాహన తప్పనిసరి : కలెక్టర్

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్ని వర్షాభావ పరిస్థితుల కారణంగా జిల్లాలోని రైతులు నష్టపోకుండా ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనలో భాగంగా బీమా చేయించకునేలా విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ కీర్తి చేకూరి వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. చెరువులు, ఎత్తిపోతల పథకాల కింద సాగుచేసే భూములతోపాటు కాలువల ఆయకట్టు శివారు ప్రాంతాల రైతులు బీమా చేయించుకునేలా చూడాలని సూచించారు. జిల్లా రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన అధికారులు భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలి

జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో పరిశ్రమలు, డీఆర్డీఏ, ఉద్యాన శాఖల అధికారులు ఆర్టీఐహెచ్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని సూచించారు. కడియం ప్రాంతంలో లభించే బంతి, చామంతి వంటి పువ్వులను ఉపయోగించుకుని సుగంధ ద్రవ్యాల పరిశ్రమల స్థాపనపై దృష్టిసారించామన్నారు. రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఆవరణలోని ఆర్టీఐహెచ్ సెంటర్‌లో నూతన ఆవిష్కరణలు చేపట్టేలా విద్యార్థులను ప్రోత్సహించాలని, ఆర్డీఐహెచ్ ద్వారా నూతన ఆవిష్కరణలు చేస్తున్న స్టార్టప్‌లను రైతులతో అనుసంధానం చేయాలని సూచించారు.

సీబీఎస్ఈ సౌత్‌జోన్ స్కేటింగ్ పోటీలు ప్రారంభం

మసీదుసెంటర్(కాకినాడ): ఆటల్లో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో ఆడాలని కాకినాడ నగర, గ్రామీణ ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, పంతం నానాజీ అన్నారు. గురువారం కాకినాడ వివేకానంద పార్కు స్కేటింగ్ రింక్‌లో లిటిల్ ఉడ్స్ స్కూల్ ఆధ్వర్యంలో సీబీఎస్ఈ సౌత్‌జోన్ స్కేటింగ్ పోటీలను వారు ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్‌లలోని 1,500 సీబీఎస్ఈ పాఠశాలల నుంచి 3,232 మంది బాలబాలికలు ఈ పోటీలో పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 26 వరకు ఈ పోటీలు జరుగుతాయన్నారు. స్కూల్ ఛైర్మన్ జీకేవీవీ నాగేశ్వరరావు, అకడమిక్ డైరెక్టర్లు జి.రాధాలక్ష్మి, జి.సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరికాయల ఒలుపు ధరల ఒప్పందంపై చర్చలు సఫలం

అంబాజీపేట, న్యూస్‌టుడే: కొబ్బరికాయల ఒలుపునకు సంబంధించి ధరల విషయంలో అటు కార్మిక సంఘాలు, ఇటు రైతులు, వర్తకుల మధ్య గురువారం జరిగిన చర్చలు సఫలం అయ్యాయి. ఒప్పందంలో కుదిరిన ధరలు రెండేళ్ల పాటు అమల్లో ఉండనున్నాయి. స్థానికంగా జరిగిన ఈ చర్చల్లో ఆగస్టు 1 నుంచి ఆమోదం తెలిపిన ధరలకు కాయలను ఒలిచేందుకు కార్మిక సంఘాల ప్రతినిధులు ఒప్పుకొన్నారు. ఈ చర్చల్లో అంబాజీపేట, నందంపూడి, గంగలకుర్రు, గంగలకుర్రుఅగ్రహారం, గున్నేపల్లి, ఇసుకపూడి కార్మిక, రైతు, వర్తక సంఘాల ప్రతినిధులు యేడిడ ఆదినారాయణ, అప్పన కాళీప్రసాద్, పండు, శ్రీనివాసరావు, భద్రరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు తీగల నుంచి మంటలు

మూడు దుకాణాలు దగ్ధం

దేవరపల్లి, న్యూస్‌టుడే: విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా మూడు టీ దుకాణాలు దగ్ధమైన ఘటన గురువారం తెల్లవారుజామున 5 గంటలకు చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. దేవరాపల్లిలో 365 బీజీ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి సమీపంలో బూసి వీరయ్య టీ దుకాణం నిర్వహిస్తున్నారు. ఎప్పటిలాగే గురువారం ఉదయం ఆయన టీ కాస్తున్న సమయంలో విద్యుత్తు షార్టుసర్క్యూట్ కారణంగా తీగల నుంచి మంటలు చెలరేగాయి. పక్కనే ఉన్న పిల్లి రాజేష్, దాసి చందు దుకాణాలకు ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో బల్లలు, కుర్చీలు, శీతల పానీయాల యంత్రాలు, ఇతర సామగ్రి కాలి బూడిదయ్యాయి. స్థానికులు భయాందోళనకు గురై ఒక్కసారిగా పరుగులు తీశారు. రెండు గ్యాస్ సిలిండర్లు పేలిపోయాయి. సమాచారం అందుకున్న దేవరపల్లి హైవే పోలీసులు, కొవ్వూరు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. మూడు దుకాణాల్లో కలిసి సుమారు రూ.10 లక్షల వరకు ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోతున్నారు. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు దుకాణాలను పరిశీలించి, బాధితులను పరామర్శించి అగ్ని ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని విద్యుత్తు, రెవెన్యూ అధికారులకు సూచించారు. ఆయన వెంట నాయకులు మునేశ్వరరావు, రామారావు, సూర్యచక్రం ఉన్నారు.

దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి సమీపంలో కాలిపోతున్న దుకాణాలు

వాడపల్లి ఆలయ అభివృద్ధికి ప్రణాళికలు

అమలాపురం కలెక్టరేట్: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశించారు. గురువారం ఆయన కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశమయ్యారు. అభివృద్ధి పనులు మూడు దశల్లో చేపట్టాలని, మొదటి దశలో పరిపాలనా అంశాలు, రెండో దశలో భౌతిక మార్పులు, మూడో దశలో పుష్కరాల నిర్వహణకు సంబంధించిన పనులు చేపట్టాలన్నారు. 40 అడుగుల మేర మాడ వీధుల విస్తరణ, అదనపు క్యూలైన్ల ఏర్పాటు, వాహనాల పార్కింగ్ వంటి సౌకర్యాలపై దృష్టి సారించాలన్నారు. ఆలయ కమిటీ, అధికారుల సమన్వయంతో పనులు చేపట్టాలన్నారు.

పెళ్లన్నాడు.. రూ.16 లక్షలు కొట్టేశాడు

యువతి ఫిర్యాదుతో నిందితుడి అరెస్టు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు.. అప్పులున్నాయి తీర్చేస్తే ఇద్దరం సంతోషంగా ఉండొచ్చని చెప్పాడు. ఇది నమ్మిన యువతి అతనికి రూ.16 లక్షలు ఇచ్చింది. నగదు అందిన తర్వాత మోసం చేశాడు. ఎస్.కోట సీఐ వి. నారాయణమూర్తి వివరాల మేరకు.. విజయనగరం జిల్లా శృంగవరపుకోట పట్టణానికి చెందిన ఓ యువతి డిగ్రీ పూర్తిచేసి కొంతకాలం హైదరాబాద్‌లో ఉద్యోగం చేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో ఉద్యోగానికి దీర్ఘకాలిక సెలవులు పెట్టి ఇంటికి వచ్చేశారు. ఇంట్లో పెళ్లి సంబంధాలు చూస్తుండటంతో ఓ మ్యాట్రిమోనీలో ప్రొఫైల్‌ను అప్‌డేట్ చేశారు. రాజమహేంద్రవరంలోని సాయిరాం నగర్‌కు చెందిన గొల్లు వంశీ రిక్వస్టు పెట్టడంతో అతని ప్రొఫైల్ పరిశీలించారు. బెంగళూరులో ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నట్టుగా ఉండడంతో.. నమ్మి అతడితో మాట్లాడటం ప్రారంభించారు. అతడి తల్లిదండ్రులు, చెల్లి కూడా మాట్లాడేవారు. తన కుటుంబసభ్యులంతా బ్యాంకు ఉద్యోగులేనని నమ్మించాడు. పెళ్లయితే జీవితం బాగుంటుందని, అప్పు ఉందని.. కట్నం కింద రూ.16 లక్షలు ఇస్తే తీర్చేస్తానని నమ్మించాడు. దీంతో తల్లి ఇంటి పత్రాలను బ్యాంకులో పెట్టి రూ.12 లక్షలు, ఫైనాన్స్, తెలిసిన వారి వద్ద అప్పు చేసి మిగతా నగదును విడతలవారీ యువతి పంపించారు. కొంత నగదును ఇంటికి వచ్చి తీసుకున్నాడు. పెళ్లి చేసుకోవాలని అడిగితే కొంత సమయం పడుతుందని దాటవేసేవాడు. అనుమానం వచ్చి రాజమహేంద్రవరం వెళ్లి చూసిన యువతి తాను మోసపోయినట్టు గ్రహించారు. అతని తల్లితండ్రులను నగదు అడిగితే ఆరు నెలల్లో ఇస్తామని నోటరీ చేయించి ఇచ్చారు. అనంతరం వారు కూడా ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోయారు. దీనిపై యువతి ఈనెల 20న ఫిర్యాదు చేయడంతో ఎస్సై నవీన్‌పడాల్ కేసు నమోదు చేశారు. ఒంగోలులో నిందితుడిని అదుపులోకి తీసుకుని గురువారం అరెస్టు చేసి రిమాండుకు తరలించామని సీఐ చెప్పారు. గతంలో ఏలూరులోనూ ఇలానే వంశీ ఒక యువతిని మోసం చేసినట్టు తెలిసిందన్నారు.

నిందితుడు వంశీ

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కరిడీ (వెయ్యింటికి):	16,000
పాతకాయ: గండేరా	24,000
గటగట	22,000
కొత్తకాయ: గండేరా	23,000
గటగట	21,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-15,500
కొత్త (పచ్చి) కాయ	15,000-16,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	145-00
రిటైల్ లైవ్	172-00
డ్రెస్డ్	267-00
స్కిన్‌లెస్	301-00

అక్రమంగా తరలిస్తున్న సిగరెట్ బాక్సుల స్వాధీనం

నల్లజర్ల, న్యూస్‌టుడే: కోల్‌కతా నుంచి కొయంబత్తూరుకు ఒక కొరియర్ కంటైనర్ వ్యాన్‌లో ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు సరైన పత్రాలు లేకుండా 160 బాక్సుల్లో అక్రమంగా తరలిస్తున్న సిగరెట్ బాక్సులను బుధవారం రాత్రి వీరవల్లి టోల్‌ప్లాజా వద్ద నల్లజర్ల ఎస్సై ఆంజనేయబాబు పట్టుకున్నారు. గురువారం మధ్యాహ్నం వాణిజ్య పన్నుల శాఖ ఉప కమిషనర్ విజయరామరాజు తమ సిబ్బందితో వచ్చి కంటైనర్‌ను పరిశీలించారు. తలుపునకు ఉన్న సీల్ తెరచి చూడగా అట్టపెట్టెల్లో సిగరెట్ బాక్సులు కనిపించాయి. వీటికి సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో సరకును స్వాధీనం చేసుకున్నారు. డ్ర